COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : 　　　　విజయవాడ,

తేది : 11 మార్చి, 2022.

## అభివృద్ధి ఊసు లేని రాష్ట్ర బడ్జెట్

రాష్ట్ర ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశాజనకంగా ఉందని, అభివృద్ధిపై దృష్టి సారించలేదని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి విమర్శించింది.

వ్యవసాయం, సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు, గ్రామీణ – పట్టణ అభివృద్ధికి నిధుల కేటాయింపులు తగ్గిపోయాయి. వ్యవసాయంలో 80% భూమిని సాగు చేస్తున్న కౌలు రైతుల సంక్షేమం గురించి ప్రస్తావన లేదు. గత ఏడాది రు.11,210 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించగా ఈ సంవత్సరం రు.11,387 కోట్లు మాత్రమే కేటాయించారు. అంటే నిధుల పెంపుదల నామమాత్రమే. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు కేవలం రు.20 కోట్లు మాత్రమే ఎక్స్‌గ్రేషియాగా ప్రకటించారు. ఈ మొత్తం బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి ఏ మేరకూ సరిపోదు. రైతు భరోసాకు లబ్ధిదారుల సంఖ్యకనుగుణంగా కేటాయింపులు లేవు.

నీటి పారుదల రంగానికి కేటాయింపులు తగ్గించారు. గత బడ్జెట్‌లో రు.13,237 కోట్లు కేటాయించగా ఈ బడ్జెట్‌లో రు.11,482 కోట్లు కేటాయించారు. దీనివల్ల వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

రాజధాని అమరావతి అభివృద్ధి ప్రస్తావన లేదు. కేటాయింపూ లేదు.

నిరుద్యోగులకు ఉపాధి కల్పించే ప్రకటన ఏమీ చేయలేదు. ఉపాధి కల్పనకు కేటాయింపులు లేకపోవడం నిరుద్యోగులను నిరాశపరిచింది. 2022 జాబ్ క్యాలెండర్ ప్రస్తావన లేదు. పెరుగుతున్న లబ్ధిదారులు, ద్రవ్యోల్బణం కనుగుణంగా సంక్షేమ రంగానికి కేటాయింపులు లేవు. రెండు సంవత్సరాల క్రితం ఉన్న కేటాయింపులే నగదు బదిలీ పథకాలకు దాదాపుగా కొనసాగుతున్నాయి. అమ్మఒడి పథకంలో పథకం ప్రారంభంలో ఎంతైతే ఒక విద్యార్థికి చెల్లించారో నేటికీ అదే చెల్లిస్తున్నారు. అమ్మఒడి చెల్లింపులు పెంచాలి.

కీలకమైన విద్య, వైద్య రంగానికి కేటాయింపులు నామమాత్రంగానే పెంచారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరోగ్య శ్రీ పథకంపై ప్రభుత్వ విధానానికనుగుణంగా నిధుల కేటాయింపు లేదు.

ఎస్సీ సబ్‌ప్లాన్‌కు రు.18,518 కోట్లు, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు రు.6,145 కోట్లు మాత్రమే కేటాయించారు. జనాభా ప్రాతిపదికన కేటాయింపులు జరుగలేదు. కేవలం నామమాత్రంగానే కేటాయించడం వల్ల వారి అభివృద్ధి కుంటుపడుతుంది.

మొత్తంగా ఈ బడ్జెట్ ఆశాజనకంగా లేదు.

(వి.శ్రీనివాసరావు)
రాష్ట్ర కార్యదర్శి